# మెట్రో ఫేజ్2కు ట్రాఫిక్ సర్వే

**డీపీఆర్ తయారీ: ఎన్వీఎస్‌రెడ్డి**



హైదరాబాద్, జనవరి 26 ప్రభాతవార్త : హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ విస్తరణ ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆమోదం తెలిపినట్లు మెట్రో ఎండి ఎన్వీఎస్‌రెడ్డి వెల్లడించారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి శంషాబాద్ విమానాశ్రయాన్ని అనుసంధానం చేస్తూ 70 కిలోమీటర్ల మేర రెండో దశలో విస్తరణకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. దీనికి సంబంధించిన ట్రాఫిక్ సర్వేలు, డీపీఆర్‌లు తయారీ శరవేగంగా జరుగుతున్నట్లు చెప్పారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం మెట్రో రైలు భవన్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం హైదరాబాద్ మెట్రో రైలు ప్రగతిని సంస్థ ఎండి వివరించారు. ఫేజ్-2లో చేపట్టబోయే మెట్రో సేవలు రాజధానిలోని అన్ని వర్గాలకు అందుతాయని వెల్లడించారు. సంస్థ ఇంజినీర్లు, ఉద్యోగులు తమను తాము పునరంకితం చేసుకోవాలని, వినూత్న మార్గంలో కొత్త శక్తితో పనిచేయాలని ఎన్వీఎస్‌రెడ్డి కోరారు.

**మెట్రో ఫేజ్-2లో 70కి.మీ రూట్ మ్యాప్..** మెట్రో ఫేజ్2 విస్తరణకు రూట్ మ్యాప్‌ను అధికారులు సిద్ధం చేశారు. దీనిలో భాగంగా 70 కిలోమీటర్ల మేర కొత్త మెట్రో మార్గాన్ని నిర్మించేలా ప్రతిపాదనలు సిద్ధం చేసిన అధికారులు సంబంధించిన వివరాలు సిఎంకు అందించారు. విస్తరణలో భాగంగా జేబీఎస్ నుంచి ఎంజీబీఎస్

**మిగతా సిటీ 3వ పేజీలో**

## ప్రతి పౌరుడు దేశాభివృద్ధికి పాటుపడేలా బాధ్యత కలిగి ఉండాలి: సినీ హీరో సుమన్



**మోతీలాల్ నెహ్రూనగర్‌లో జాతీయ జెండాను ఎగురవేస్తున్న సినీ హీరో సుమన్**

బేగంపేట జనవరి 26,ప్రభాతవార్త : బేగంపేట మోతీలాల్ నెహ్రూనగర్‌లో సినీ హీరో సుమన్, అలనాటి మేటి నటి రోజా రమణిలు గణతంత్ర వేడుకలలో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పౌరుడు దేశ సేవకు,దేశాభివృద్ధికి పాటుపడేలా బాధ్యతలను కల్గి ఉండాలని అన్నారు.ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగం ఉన్న దేశం గా భారత్ ఖ్యాతి గాంచిందన్నారు.అలాంటి దేశంలో మనం జన్మించడం ఎంతో అదృష్టమని అన్నారు.ఎంతో మంది మహనీయుల త్యాగాల ఫలితమే మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు.వారిని ఎల్లప్పుడూ స్మరించుకోవాలన్నారు.ఇటీవల నిర్వహించిన బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పోటీలలో విజేతలకు సుమన్,రోజా రమణి చేతుల మీదుగా అందజేసారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు గౌర శ్రీనివాస్,ఉపాధ్యక్షులు చెల్లా సంజయ్,కోశాధికారి చంద్రశేఖర్,కమిటీ సభ్యులు విశాల్ సూధం,జయశ్రీ,నరేష్‌భట్,కాలనీ వాసులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో రాజ్యాంగాన్ని పరిరక్షించాలి

**ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్**



**ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ, టిజెఎస్ అధినేత ప్రొఫెసర్ కోదండరామ్**

చిక్కడపల్లి, జనవరి 26 ప్రభాతవారత: డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగంను పరిరక్షించి దాని అమలు కోసం ప్రయత్నం చేయడమే తమ ప్రధమ కర్తవ్యమని నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన తెలంగాణ జనసమితి అధినేత ప్రొఫెసర్ కోదండరామ్ పేర్కొన్నారు. శుక్రవారం గాంధీనగర్ డివిజన్‌లోని అరుంధతినగర్‌లో 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా డివిజన్ టిజెఎస్ అధ్యక్షుడు జి.రవీందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని ప్రొఫెసర్ కోదండరామ్ ఆవిష్కరించి ప్రసంగించారు. కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త, సిబిఎస్ ఐఎఎస్ అకాడమి అధినేత్రి బాలలత, టిజెఎస్ గ్రేటర్ అధ్యక్షుడు ఎం.నరసయ్య, నియోజకవర్గం నేతలు మెరుగు శ్రీనివాస్ యాదవ్, ఎస్.జస్వంత్, జైపాల్‌రెడ్డి, కాకునూరు సుధాకర్, పులిపాటి సుధాకర్, వెంకటయ్య, అజయ్‌గౌడ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు. జాతీయ స్థాయిలో రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్



కూకట్‌పల్లి, జనవరి 26 ప్రభాతవార్త: 75వ గణ తంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కూకట్‌పల్లి జోనల్ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని కమిషనర్ అభిలాష అభినవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జోనల కమిషనర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ఎంతో మంది ప్రాణ త్యాగాలు చేశారని, అమరుల త్యాగఫలం కారణంగానే దేశానికి స్వాతంత్రం వచ్చిందని, అమరుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ప్రతి ఒక్కరూ దేశ అభ్యున్నతిలో భాగస్వాములు కావాలని అభిలాష అభినవ్ కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు క్రిష్ణయ్య రమేష్‌లతోపాటు ఎస్ఇ చిన్నారెడ్డి, ఇఇలు డి.గోవర్ధన్‌గౌడ్ పి.సత్యనారాయణలు మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆస్టర్‌ప్రైమ్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు

హైదరాబాద్, జనవరి 26,ప్రభాతవార్త: 75 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం అమీర్‌పేట్ ఆస్టర్‌ప్రైమ్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఛీఫ్ మెడకిల్ ఆఫీసర్ డా.షేక్ సర్దార్ జాతీయ జెండా ఎగురవేశారు. ఈకార్యక్రమంలో ఆస్టర్‌డిఎం హెల్త్‌కేర్ వ్యవస్థాపకులు డా.అజాద్ మూపెన్, ఫైనాన్స్ హెడ్ ప్రశాంత్, హెచ్‌ఆర్ మేనేజర్ వైసుధ తదితరులు పాల్గొన్నారు.

**బసవతారకంలో..**

75 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రిలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ట్రస్ట్‌బోర్డు సభ్యులు జెఎస్‌ఆర్ ప్రసాద్ జెండాను ఎగురవేశారు. సిఈవో కృష్ణయ్య, మెడికల్ డైరెక్టర్ డా.ఫణికోటేశ్వర్‌రావు, మెడికల్ సూపరిండెంట్ డా.కల్పనా రఘునాథ్, తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్ వార్త

# త్రివర్ణశోభితం



## ముువ్వన్నెలతో మురిసిన మహానగరం





మహానగరం మువ్వన్నెలతో మురిసింది.దేశభక్తి ఉప్పొంగింది. శుక్రవారం గణతంత్ర వేడుకల వేళ వీధి వీధినా త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలతోపాటు, కాలనీ, బస్తీ, యువజన సంఘాల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్న పెద్ద అన్న తేడా లేకుండా జాతీయ జెండాను చేతబూని దేశం విషయంలో అంతా ఒక్కటే అని చాటారు. ప్రభుత్వ కార్యాలయాలు, వ్యాపార వాణిజ్య సంస్థల భవనాలు, ప్రధాన రహదారులు, కూడళ్లు విద్యుద్దీపాలతో త్రివర్ణాలు ఆకట్టుకున్నాయి. యువకులు జాతీయ జెండాలతో బైక్ ర్యాలీలు నిర్వహించారు. నాంపల్లి పబ్లిక్‌గార్డెన్‌లో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ జాతీయ జెండాను ఎగురవేశారు. పరేడ్ గ్రౌండ్‌లో అమర జవాన్‌ల స్థూపం వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాళులర్పించారు. విద్యాసంస్థలు అట్టహాసంగా వేడుకలు నిర్వహించారు. క్రీడా, సాంస్కృతిక,ఇతరత్రా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.



# టీఎస్ ఎస్పీడీసీఎల్ పెద్దల పర్యవేక్షణ ఎక్కడ?

**కరెంట్ కార్యాలయాల్లో కాసులిస్తేనే కదులుతున్న ఫైళ్ళు**

**అవినీతికి కేరాఫ్ డీఇలు, ఏఇల కార్యాలయాలు**



హైదరాబాద్, జనవరి 26 ప్రభాతవార్త: టీఎస్ ఎస్పీడీసీఎల్ డీఈలు, ఏఇల కార్యాలయాల్లో అవినీతి రాజ్యమేలుతోంది. కార్యాలయాల్లో ముడుపులు ఇస్తేనే ఫైళ్ళు ముందుకు కదులుతున్నాయి. టీఎస్ఎస్పీడీసీఎల్ ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో తమకు అడ్డే లేదన్న ధీమాతో కార్యాలయాల్లో కీలక బాధ్యతల్ని నిర్వహిస్తున్న కొందరు అధికారులు, సిబ్బంది తమ అవినీతి దందా కొనసాగిస్తున్నారు. కూకట్‌పల్లి, మేడ్చల్ డీఈల కార్యాలయాలతో పాటు మియాపూర్, హైదర్‌నగర్, బాచుపల్లి, నిజాంపేట , మేడ్చల్, షామీర్‌పేట, అలియాబాద్, కొంపల్లి ఏఇల కార్యాలయాల్లో పైసలు ముట్టందే ఫైళ్ళు ముందుకు కదలడంలేదు. ప్రజలకు మెరుగైన సేవల్ని అందించాల్సిన కొందరు అధికారులు మామూళ్ళ కోసం తహ తహలాడుతూ తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. కొందరు అధికారులు జేబులు నింపుకోవడంలోనే ధ్యాస తప్ప వినియోగదారుల సమస్యలను పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) దృష్టి సారించకపోవడంతో తమకు అడ్డే లేదన్న ధీమాతో కొందరు అధికారులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ బ్రోకర్లు, లైన్‌మెన్లు, కార్యలయ సిబ్బంది, మధ్యవర్తులతో అక్రమ వసూళ్ళకు పాల్పడుతూ అవినీతి దందా కొనసాగిస్తున్నారు. పలు ప్రాంతాల్లో వ్యక్తిగత గృహాలతోపాటు బహుళంతస్తుల భవనాలతోపాటు కమర్షియల్ భవనాలు, వెలుస్తున్నాయి. కొత్త కనెక్షన్ కావాలన్నా, కొత్త లైన్ వేయాలన్నా, అపార్ట్‌మెంట్‌లో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసుకోవాలన్నా, ఇంటి ముందు అదనపు విద్యుత్ సంభం ఏర్పాటు చేయాలన్నా పెద్ద మొత్తంలో లంచాలు ఇవ్వనిదే పనులు కావడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. క్షేత్రస్థాయిలో ఉండే ఈ విభాగం అధికారులు కుమ్మక్కై పెద్దఎత్తున అక్రమార్జనకు పాల్పడుతూ కోట్ల అక్రమాస్తులు కూడబెట్టినట్లు తెలిసింది. ప్రతి పనికీ ఓ ధరను ముందే సిద్ధం చేసి మరీ వసూళ్ళకు దిగుతున్నారు.జేబులు నింపుకోవడమే లక్ష్యంగా తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న కొందరు అధికారుల మూలంగా ఎంతో మంది దరఖాస్తుదారులు నెలలతరబడి తమ పనులు క్లియర్ కావడం కోసం పడిగాపులు కాస్తున్నారు. కారా ్యలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన దుస్థితి నెలకొంది. వినియోగదారులతోపాటు బిల్డర్లు, కాంట్రాక్టర్లను మామూళ్ళ కోసం పీడిస్తున్నారు. కొందరు అధికారులు అయితే బంధువులు, ఇతరులను బినామీలుగా పెట్టుకుని కాంట్రాక్ట్ పనులను దక్కించుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కొత్త విద్యుత్ కనెక్షన్లకు వర్క్ ఎస్టిమేషన్ నుంచి బహుళ అంతస్తులకు ప్యానల్ బోర్డులు, డీటీఆర్ మీటర్ల జారీలకు అందినంత దండుకుంటున్నారు. పలు ప్రాంతాల్లోని వివాదస్పద స్థలాల్లో నిర్మించిన నిర్మాణాలకు ఎలాంటి కనెక్షన్లు ఇవ్వడానికి వీలు లేదు. అయితే పెద్ద మొత్తంలో మామూళ్ళను తీసుకుని ట్రాన్స్‌ఫార్మర్లను , ప్యానల్‌బోర్డులను మంజూరు చేస్తున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. డీఇలు, ఏఇలు తనిఖీలు, సమావేశాల పేరుతో కార్యాలయాలకు ఎప్పుడు వస్తున్నారో ఎప్పుడు పోతున్నారో తెలియని పరిస్థితి. దీంతో కార్యాలయాలకు వినియోగదారులు వస్తే అధికారులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు.

**పట్టించుకోని ఉన్నతాధికారులు..** అయితే డీఇల కార్యాలయాలతో పాటు సెక్షన్(ఏఇ)ల కార్యాలయాల్లో టీఎస్ఎస్పీడీసీఎల్ ఉన్నతాధికారులు తనిఖీలను మరిచిపోయారన్నట్లుగా ఉంది. తనిఖీలు, పర్యవేక్షణ లేకపోవడంతో డీఇలు, ఏఇల కార్యాలయాల్లో కొందరు అధికారులు, సిబ్బంది తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. . వీరు కార్యాలయానికి ఎప్పుడు వస్తారో ఎప్పుడు పోతారో తెలియక వివిధ పనులపై వస్తున్న ప్రజలు పడిగాపులు కాయాల్సిన దుస్థితి నెలకొంది. అపార్ట్‌మెంట్లకు కనెక్షన్‌కావాలంటే ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. కనెక్షన్లు, ప్యానల్ బోర్డులు, స్విచ్‌గేర్‌లు, ఎర్త్‌ల మంజూరుకు గాను పెద్దమొత్తంలో మామూళ్ళను వసూలు చేస్తున్నారు అపార్ట్‌మెంట్లలో డీటీఆర్ మంజూరుకు ఓ రేటు కమర్షియల్ బహుళంతస్తుల భవనాలకు మరో రేటు, కొత్త కనెక్షన్లు, ప్యానల్ బోర్డులు, డీటీఆర్‌లు, లైన్ల మంజూరుకు కొందరు అధికారులు తమ ఇష్టారాజ్యంగా వసూళ్ళకు ప్పాలుదుతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. బహుళంతస్తుల , కమర్షియల్ భవనాలకు సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్ మంజూరుకు రెండు లక్షల నుంచి ఐదు లక్షలు, పది లక్షలకు పైగానే ముడుపులు తీసుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇలా పనికో రేటు అన్నట్లు లక్షల్లోదండుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. పెరిగిన విద్యుత్ అవసరాలకు అనుగుణంగా విద్యుత్ సరఫరా చేయడంలో కొందరు అధికారులు నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే పెరిగిన విద్యుత్ కనెక్షన్లను దృష్టిలో పెట్టుకుని కొత్తగా ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా అధికారులు వ్యవహరిస్తుడడంతో విద్యుత్ సమస్యలు అంతకంతకు పెరుగుతున్నాయి. అక్రమ వసూళ్ళకే పరిమితమై వినియోగదారుల సమస్యలను పట్టించుకోవడంలేదు.

## ఉప్పల్‌లో పోటెత్తిన అభిమానం





ఉప్పల్ స్టేడియంలో భారత్-ఇంగ్లాండ్ టెస్ట్ మ్యాచ్‌లో పరుగుల ఉప్పెన ఎగిసింది. అభిమానులు ప్రతి బంతి, పరుగునూ ఆస్వాదించారు.హైదరాబాద్‌లోని రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో భారత్, ఇంగ్లాండ్ తొలి టెస్ట్ మ్యాచ్ రెండవ రోజు సూపర్ హిట్ అయ్యింది. నువ్వా..నేనా అంటూ చివరి వరకూ నరాలు తెగే ఉత్కంఠ పోరు కొనసాగింది.



## కలెక్టరేట్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు

**జెండావిష్కరించిన కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



హైదరాబాద్, జనవరి 26,ప్రభాతవార్త: హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం గణతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం జిల్లాలో అమలవు తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు సాధించిన ప్రగతి గురించి ప్రసంగించారు. వేడుకల సందర్భంగా మధురా నగర్‌లలోని శిశువిహార్ చిన్నారులు, జామై ఉస్మానియా హైస్కూల్, విశాల భజార్ హైస్కూల్, మలక్‌పేట్ హైస్కూల్, మెహబూబియా హైస్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. అనంతరం ఉత్తమ సేవలందించిన జిల్లా అధికారులకు, ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధుసూధన్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ పతాకాన్ని ఎగుర వేసిన ఎంపి అసదుద్దీన్ ఓవైసీ



చార్మినార్,జనవరి 26 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతనగరంలోని పలు ప్రాంతాలలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.హైదరాబాద్ పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఓవైసీ మదీనా సమీపంలోని మహ్మద్ క్యాప్ మార్ట్ ,మూసాబౌలి,మొగల్‌పురలోని జామైతుల్ మోమినాథ్‌లలో మువ్వెన్నెల జెండాను ఎగురు వేశారు. మదీనా సమీపంలోని మహ్మద్ క్యాప్ మార్ట్ వద్ద జరిగిన 75వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్ సోహెల్ ఖాద్రి,మహ్మద్ క్యాప్ట్ మార్ట్ ఎండి మహ్మద్ ఇలియాస్ బుఖారితో పాటు పలువురు పాల్గొన్నారు.

## టిఎస్ఎస్‌పిడిసిఎల్ జెండా ఆవిష్కరించిన సిఎండీ



హైదరాబాద్, జనవరి 26,ప్రభాతవార్త: దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టిఎస్ఎస్‌పిడిసిఎల్)లో శుక్రవారం గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమానికి సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫారుఖీ ముఖ్యఅతిధిగా హాజరై జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈసంరద్భంగా సిఎండీ మాట్లాడుతూ నిర్దేశిత లక్ష్యాలను చేరుకుంటూ విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేలా ప్రతిఒక్కరూ పట్టుదలతో పనిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు టి.శ్రీనివాస్, జె.శ్రీనివాస్‌రెడ్డి, కె.రాములు, జి.పర్వతం, సిహెచ్ మదన్‌మోహన్‌రావు, స్వామిరెడ్డి, జి.గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి నిలయంలో గణతంత్ర వేడుకలు



**రాష్ట్రపతి నిలయంలో భక్తిగీతాలు ఆలపిస్తున్న ఫ్రీ టూ ప్లే డ్యాన్స్ స్టూడియో చిన్నారులు**

హైదరాబాద్, జనవరి 26 ప్రభాతవార్త : బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ఫ్రీ టూ ప్లే డ్యాన్స్ స్టూడియో చిన్నారుల భక్తిగీతాలు ఆహ్లాదకరంగా ఆలపించారు. పూనం మోడం పర్యవేక్షణలో త్రివర్ణపతకాలతో చిన్నారుల కోలాహలం ఆకట్టుకున్నాయి.

# నగర వాడల్లో రెపరెపలాడిన జాతీయం జెండా





కుత్బుల్లాపూర్ గణేష్‌నగర్‌లో జాతీయ గీతాన్ని ఆలపిస్తున్న కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్, బొడ్డు వెంకటేశ్వరరావు, విన్యాసాలు నిర్వహిస్తున్న విద్యార్థులు, సికింద్రాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేస్తున్న ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ తదితరులు





మారేడ్‌పల్లిలో తలసాని నివాసం వద్ద జాతీయ జెండాను ఎగరవేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, 5వ వార్డు సంజీవయ్య నగర్‌లో జెండా ఎగరవేస్తున్న బిజెపి కంటోన్మెంట్ ఇన్‌ఛార్జి శ్రీగణేష్, దుండిగల్ మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో జెండా ఆవిష్కరించి వందనం చేస్తున్న చైర్‌పర్సన్ క్రిష్ణవేణిక్రిష్ణ





శ్రీనివాస్‌నగర్ చౌరస్తాలో జాతీయజెండాను ఆవిష్కరిస్తున్న బీజేపీ నేతలు మేకలసారంగపాణి, జెండాను ఆవిష్కరించిన కమీషనర్ రామకృష్ణ, జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న మున్సిపల్ కమీషనర్ కె.శ్రీహరి

**కుత్బుల్లాపూర్‌లో ఘనంగా ఘణతంత్ర వేడుకలు**

**కుత్బుల్లాపూర్..** కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధి లో ఘనంగా గణతంత్ర వేడుకలు నిర్వహించారు. కుత్బుల్లాపూర్ డివిజన్ గణేష్‌నగర్‌లో స్థానిక నేతలు, మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర వేడుకలో కుత్బుల్లాపూర్ శాసన సభ్యులు కె.పి.వివేకానంద్ పతాకావిష్కరణ నిర్వహించి అనంతరం గణేష్‌నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ప్రసంగించారు. ఈసందర్భంగా రాజ్యాంగ నిర్మాణంలో భాగం పంచుకున్న ప్రతిఒక్కరిని స్మరిం చుకున్నారు. మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతల ముందుచూపును కొనియాడారు.

**చైతన్య విద్యానికేతన్ హైస్కూల్‌లో..** మగ్దూంనగర్‌లో గల చైతన్య విద్యానికేతన్ హైస్కూల్ లో నిర్వహించిన భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు విద్యార్థులు,వారి తల్లిదండ్రులను ఆకట్టుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్, ట్రస్మ(తెలంగాణ రాష్ట్ర రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్) రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి యాదగిరి పాల్గొని మండలస్థాయిలో కబడ్డీపోటీలలో రన్నర్లుగా నిలిచిన విద్యార్థినీ, విద్యార్థులకు ట్రోఫీని అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సాయితేజ, డైరెక్టర్లు మంగదేవి, డాక్టర్.శృతి విద్య,నిఖిల్ పాల్గొన్నారు.

**కె.ఎం.గౌరీష్ ఆధ్వర్యంలో...** కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలు, బస్తీలలో గణతంత్ర దినోత్సవ వేడుకలలో మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్ పాల్గొని జాతీయ పతాకావిష్కరణ నిర్వహించారు. పద్మానగర్ ఫేజ్‌ఒకటిలో సంక్షేమ సంఘ ప్రతినిధులు నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాణానికి కృషిచేసిన నేతలను కొనియాడారు. కార్యక్రమంలో రమణారెడ్డి, నర్సింహ్మారెడ్డి, బొంబాయ్ శ్రీనివాస్, రంగ సుబ్బయ్య, ఖాసీమ్, బ్రహ్మయ్య, సురేందర్‌రెడ్డి. నార్లకంటి బాలయ్య, ఖాసీంఫీరా తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

**జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పద్మారావు గౌడ్**

**అడ్డగుట్ట..** సికింద్రాబాద్ సీతాఫల్ మండిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సామల హేమ, బిఆర్‌ఎస్ యువనేత రామేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**సికింద్రాబాద్, కంటోన్మెంట్‌లో గణతంత్ర దినోత్సవం**

**కంటోన్మెంట్..** సికింద్రాబాద్,కంటోన్మెంట్ నియోజకవర్గాల్లోని వివిధ ప్రాంతాల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయా బస్తీలు,కాలనీల్లో ఏర్పాటు చేసిన జాతీయ జెండాలను ఎమ్మెల్యేలు,కార్పొరేటర్లు ఎగరవేశారు. వెస్ట్ మారేడ్‌పల్లిలోని తలసాని నివాసం వద్ద ఏర్పాటు చేసిన జాతీయ జెండాను సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆకులరూప, సుబ్రమణ్య స్వామి దేవాలయం చైర్మన్ సంతోష్ యాదవ్, ఆకులహరిక్రిష్ణ,నాగులు పాల్గొన్నారు.

**ప్రకాష్‌నగర్ ఎక్స్‌టెన్షన్ రెసిడెన్స్‌వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర వేడుకలు**

**బేగంపేట..** బేగంపేట ప్రకాష్‌నగర్ ఎక్స్‌టెన్షన్ రెసిడెన్స్‌వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 75వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు షేక్ గౌస్,ఛీఫ్ అడ్వైజర్ చిలుకూరి శ్రీనివాసరావు చేతుల మీదుగా జాతీయ జెండాను ఎగురవేసారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ వారు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో అడ్వైజర్లు ఎండీ ఖలీల్,ఎండీ అస్లాం,ఉపాధ్యక్షులు ఎండి అఫ్రోజ్ అహ్మద్,ఎండీ ఇషాక్,ప్రధాన కార్యదర్శి ఓంస్వామి, జాయింట్ సెక్రటరీ ఎండీ జిబ్రాన్‌ఖాన్, ట్రెజరర్ షేక్ రిజ్వాన్, ఎండి అహ్మద్‌లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చిన్నారులకు స్వీట్లు పంచిపెట్టారు.

**సికింద్రాబాద్..** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకలను వాడవాడలా ఘనంగా జరిపారు. సీతాఫల్‌మండిలోని సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యాక్రమంలో కార్పొరేటర్ సామలహేమ యువనేతలు రామేశ్వర్‌గౌడ్ పాల్గొన్నారు.

**శ్రీనివాస్‌నగర్ చౌరస్తాలో..** శ్రీనివాస్‌నగర్ చౌరస్తాలో బీజేపీ నేతల మేకల హర్షకిరణ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని అవిష్కరించారు. ఈ కార్యాక్రమంలో మహంకాళి జిల్లా అధ్యక్షుడు శ్యామ్ సుందర్ గౌడ్, ప్రధానకార్యాదర్శి మేకల సారంగపాణి, కీర్తి, సరిత, సౌజన్య, కల్యాణి, లతగౌడ్, శారద, కనకట్ల హరి, రాజు, బాలు, సాయియాదవ్, నాగరాజు, సతీష్, రమేష్ ఇతర నేతలు పాల్గొన్నారు.

**నిజాంపేట్..** 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎన్ఎంసి కమీషనర్ రామకృష్ణ రావు, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, గీతాలాపన చేశారు. అనంతరం ఆయా విభాగాల విధుల్లో ఉత్తమ సేవలు కనబరిచిని ఎన్ఎంసి ఉద్యోగులకు అతిథుల చేతుల మీదుగా అవార్డులు, సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**కొంపల్లి..** 75వ జాతీయ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం ఉదయం 8:15 గంటలకు కొంపల్లి పురపాలక సంఘం ఆవరణలో, అలాగే 8:45గంటలకు దూలపల్లి వార్డు కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ కె.శ్రీహరి చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ సన్న శ్రీశైలం యాదవ్, వైస్‌చైర్‌పర్సన్ రత్లావత్ గంగయ్య నాయక్, వార్డు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**జీడిమెట్ల..** గణతంత్ర వేడుకల్లో భాగంగా శుక్రవారం సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలో గల వివిధ బస్తీలలో 130 డివిజన్ కార్పొరేటర్ హేమలత సురేష్‌రెడ్డి జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శివాజీ శివగౌడ్, విజయ్, రాజుగౌడ్, జహంగీర్, నారాయణరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**జీడిమెట్ల..** 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కార్మిక నాయకులు చింతల నాగరాజు తన నివాసంలో కార్మికుల అందరితో కలిసి శుక్రవారం గణతంత్రి దినోత్సవ వేడుకల్లో పాల్గొని జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ఎంతోమంది అమరుల త్యాగఫలితమే గణతంత్ర దినోత్సవం, మన గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం యువత అందరం కృషి చేయాలని ఆకాంక్షించారు.

**పేట్ బషీరాబాద్..** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జీడిమెట్ల డివిజన్ వెన్నెలగడ్డలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ అధ్యక్షులు బండి శ్రీనివాస్‌గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం శ్రీనివాస్‌గౌడ్ చిన్నారులకు బహుమతులను, స్వీట్లను పంపిణీ చేశారు.

**మూడు రంగుల జెండా ముచ్చటైన మన భారత జెండా: కాంగ్రెస్ నేత బండి రమేష్**

**కెపిహెచ్‌బి కాలనీ..** సమరయోధుల త్యాగఫలం నేటి గణతంత్ర దినోత్సవ సంబరం అని మూడు రంగుల జెండా ముచ్చటైన మన భారతజెండా అని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే బండి రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం 75వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా నియోజకవర్గం వివిధ డివిజన్‌లలో కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వరరావులు జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ అల్లాపూర్ డివిజన్‌కు చెందిన 100మంది ముస్లి కుటుంబాలకు చెందిన సోదరులు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, బి బ్లాక్ ప్రెసిడెంట్ తూము వేణు, తూము సంతోష్, వివిధ డివిజన్ల ప్రెసిడెట్స్ రమేష్, ప్రవీణ్, నరసింహ యాదవ్, కృష్ణరాజ్‌పుత్, మధుగౌడ్, మల్లికార్జున యాదవ్, శివచౌదరి, అరుణ్, రజిత, లక్ష్మీ, అరవింద, రేణుక, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

**రాష్ట్రంలో కార్మికుల సంక్షేమానికి పెద్దపీట : కార్మిక శాఖ కమిషనర్ కృష్ణ ఆదిత్య**

**చిక్కడపల్లి..** రాష్ట్రంలో కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని కార్మిక శాఖ కమిషనర్ కృష్ణఆదిత్య అన్నారు. దేశ ప్రగతిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని శుక్రవారం ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయం ఆవరణలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రసంగించారు. కార్యక్రమంలో ఆ శాఖ అదనపు కమిషనర్ డాక్టర్ ఇ.గంగాధర్, జంటనగరాలు, రంగారెడ్డి జిల్లా జాయింట్ కమిషనర్లు శ్యామ్‌సుందర్‌రెడ్డి, చతుర్వేది, డిసిఎల్ రవీందర్‌గౌడ్, ఏసీఎల్‌లు జిబిఎన్.స్వామి, సత్యనారాయణరెడ్డి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామన్నారు. కార్మికులు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.



జాతీయ పతాకావిష్కరణలో పాల్గొన్న కార్పొరేటర్



గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బండి రమేష్



కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కమిషనర్ కృష్ణ ఆదిత్య



గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న దేవర వంశీ

**ముళ్ళ కంచెలను తొలగించాం: డిసిసి అధ్యక్షుడు ఎం.అనీల్‌కుమార్‌యాదవ్**

**చిక్కడపలి..** రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్‌ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజలకు స్వేచ్ఛవచ్చిందని సికింద్రాబాద్ డిసిసి అధ్యక్షుడు ఎం.అనీల్ కుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం గాంధీనగర్‌లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్‌నేత భానుచందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని ఎం.అనీల్‌కుమార్ యాదవ్ ఆవిష్కరించి ప్రసంగించారు. కార్యక్రమంలో పార్టీ నేతలు మారిశెట్టి నర్సింగరావు, గుర్రం శంకర్, బాబ్జీ, గుండు జగదీశ్, నవీన్, అభిషేక్‌కెన్నడి, సలీమ్, బ్రహ్మం, భాస్కర్, కృష్ణ, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

**మెహిదీపట్నం..** గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం కార్వాన్ నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. బస్తీలు, కాలనీలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలతో పాటు విద్యాలయాల్లో ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. పలుచోట్ల నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొని జాతీయ జెండాలను ఎగురవేశారు. నాయకులు దేవర శ్రీనివాస్, బోడి అశోక్ కుమార్ యాదవ్, గంగాధర్, సుధాకర్ యాదవ్, నామ యాద గిరినేత, స్థానికులు ఉన్నారు.



కుమ్మరిగూడలోని రీజినల్ పాస్‌పోర్టు కార్యాలయం వద్ద బిజెపి మధ్యప్రదేశ్ ఇన్‌చార్జి మురళీధర్‌రావు జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం



డాక్టర్ ఎం.మనోజ్‌రెడ్డికి ఉత్తమ డాక్టర్ అవార్డును ప్రదానం చేస్తున్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి

## 4వ సారి ఉత్తమ డాక్టర్ అవార్డును దక్కించుకున్న ఎం మనోజ్‌రెడ్డి

సైఫాబాద్, జనవరి 26 ప్రభాతవార్త: రోగులకు విశేషమైన సేవలు అందించి ఇప్పటికే మూడు సార్లు ఉత్తమ డాక్టర్ అవార్డులు పొందిన రీజినల్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ ట్రైనింగ్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.మనోజ్‌రెడ్డికి 4వ సారి రాష్ట్ర ప్రభుత్వం 'ఉత్తమ డాక్టర్ అవార్డు'ను ప్రకటించింది. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి కార్యాలయంలో డాక్టర్ ఎం.మనోజ్‌రెడ్డికి ఉత్తమ డాక్టర్ అవార్డును ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా కలెక్టర్ మధుసూదన్, జిల్లా మెడికల్ ఆఫీసర్ వెంకటి పాల్గొన్నారు. అంతకు ముందు మనోజ్‌రెడ్డి నిమ్స్‌లో డాక్టర్‌గా పనిచేస్తున్నప్పుడు రెండు పర్యాయాలు 2016-17 సంవత్సరాల్లో, 2021-22 సంవత్సరాల్లో ఉత్తమ డాక్టర్ అవార్డులు పొందగా, 3వ సారి 2023లో వరల్డ్ పాపులేషన్ డే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ డాక్టర్ అవార్డును ప్రదానం చేసింది. నేడు 4వ సారి ఉత్తమ డాక్టర్ అవార్డును దక్కించుకున్నారు.

## ఉత్తమ ప్రశంసపత్రాన్ని అందుకున్న మేడ్చల్ రవాణాశాఖాధికారి కిషన్



పేట్ బషీరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త : గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆయా విభాగాలలో అత్యుత్తమ సేవలు అందించిన అధికారులను జిల్లా కలెక్టర్ గౌతమ్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందించారు. ప్రశంస పత్రాలను అందుకున్న వారిలో మేడ్చల్ జిల్లా రవాణాశాఖ అధికారి కిషన్ తన పని తీరు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి కిషన్‌ను మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ ప్రతాప్‌రాజా, జిల్లా రవాణాశాఖా ఉద్యోగులు జి.రవికుమార్, జి.మహేష్, ఎల్. త్రివేణ్‌భాయ్, ఏఓ ప్రదీప్ రామకృష్ణతో పాటు ఉద్యోగులు, సిబ్బందిని సన్మానించి అభినందించారు.



అంబర్‌పేటలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



అంబర్‌పేటలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ పార్టీ నేత డాక్టర్ సి.రోహిన్‌రెడ్డి, చిత్రంలో మాజీ కార్పొరేటర్ పులి జగన్ తదితరులు



గోల్కొండలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్



కాచిగూడలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ కార్పొరేటర్ ఎక్కాల చైతన్య కన్నా



కంటోన్మెంట్‌లో జాతీయ జెండాను ఎగరవేస్తున్న ఎమ్మెల్యే లాస్య నందిత తదితరులు

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

దుండిగల్, జనవరి 26 ప్రభాతవార్త: విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడంలో భాగంగా దొమ్మరపోచంపల్లి, రాజీవ్‌గృహకల్ప విద్యు త్ సబ్‌స్టేషన్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం(27-01-2024) విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ సురేందర్‌రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. డి.పి.పల్లి ఎస్ఎస్-1 11కెవి ఐడిఏ ఫీడర్ పరిధిలోని దుర్గాకాలనీ, పోచంపల్లి విలేజ్, సారేగూడెం, మాధవరావుకాలనీ, సాయిబాబాకాలనీ, మల్లన్నఆలయం, కలిదిండి లేఅవుట్, అల్కాలిక్ మెటల్ కంపెనీ, మార్స్ కంపెనీ, హెచ్‌పి పెట్రోల్‌బంక్ తదితర ప్రాంతాల్లో ఉదయం 10గంల నుండి మధ్యాహ్నం 2గంల వరకు, ఆర్‌జీకే ఎస్ఎస్ 11కెవి కృషికాలనీ ఫీడర్ పరిధిలోని కృషికాలనీ, సూరారం తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం 2గంల నుండి సాయంత్రం 4గంల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. సమస్యను గుర్తించి వినియోగదారులు తమతో సహకరించాల్సిందిగా ఏఈ కోరారు.

## రెసోనెన్స్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవం




విద్యార్థినిలతో భారతీయం సత్యవాణి

దుండిగల్, జనవరి 26 ప్రభాతవార్త: రెసోనెన్స్ ఎడ్యూకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను దుండిగల్ క్యాంపస్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మథర్ ఆఫ్ డెమోక్రసీ థీమ్‌తో విద్యార్థినులు భారతదేశ మ్యాప్ ఆకారంలో మానవహారంగా ఏర్పడ్డారు. 75మీటర్ల పొడవు గల భారతదేశ జెండాతో కవాతు నిర్వహించారు. ఈకవాతులో విద్యార్థులతో పాటు ముఖ్య అతిథిగా విచ్చేసిన భారతీయం వ్యవస్థాపకులు మోటివేషనల్ స్పీకర్ శ్రీమతి భారతీయం సత్యవాణి, రెసోనెన్స్ హైదరాబాద్ సెంటర్స్ మేనేజింట్ డైరెక్టర్ శ్రీ పూర్ణచంద్రరావు పాల్గొన్నారు. ఈసందర్భంగా సత్యవాణి మాట్లాడుతూ 75మీటర్ల భారత జెండాతో కవాతు చేస్తూ వినూత్న రీతిలో గణతంత్ర దినోత్సవాన్ని జరిపిన అందరికి అభినందనలు తెలిపారు.

## రెపరెపలాడిన మువ్వెన్నెల జెండా

యూసుఫ్ గూడ, జనవరి 26, ప్రభాతవార్త : గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా యూసుఫ్ గూడ వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు జూబ్లీహిల్స్ శాసన సభ్యులు మాగంటిగోపినాథ్ పాల్గొని జెండాను ఆవిష్కరించారు.అదేవిధంగా నియోజకవర్గం పరిధిలోని బోరబండ, రహ్మత్‌నగర్, ఎస్‌పిఆర్‌హిల్స్, ఎర్రగడ్డ, వెంగళరావునగర్ తదితర ప్రాంతాలలో ఏర్పాటుచేసిన జాతీయ జజెండాలను ఆయన ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో డిఎమ్‌సి సెల్వానాయక్, యూసుఫ్‌గూడ కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్, వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదిప్య విజయ్‌కుమార్, నర్సింగ్ దాస్, బసవరాజు, డి.సంజీవ, తదితరులు పాల్గొన్నారు.



యూసుఫ్‌గూడ వార్డు కార్యాలయం గణతంత్ర దినోత్సవం వేడుకల్లో జెండాను ఆవిష్కరిస్తున్న శాసన సభ్యులు మాగంటిగోపినాథ్

**పాండురంగానగర్‌లో..** 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని పాండురంగానగర్‌లోని నీలిమ ఆసుపత్రి వద్ద జాతీయ జెండాను ఆసుపత్రి డైరెక్టర్ నీలిమ శ్రీనువాస్ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా ఆపదలో ఉన్న వారికి ఆదుకునేందుకు స్వచ్ఛందంగా రక్తదాన శిబిరంలో పలువురు డాక్టర్లు, సిబ్బంది రక్తదానం చేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ నవీన్ చంద్రారెడ్డి, డాక్టర్ శ్రీతేజ, తదితరులు పాల్గొన్నారు.



పిఆర్‌నగర్ నీలిమ ఆసుపత్రిలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా రక్తదానం చేస్తున్న వైద్యులు



జాతీయజెండాను ఆవిష్కరిస్తున్న కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధికారిణి రోహిణ్ణి,విద్యాశాఖ టిఎన్‌జిఓ అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్, బాస్కర్,దేవిడ్,ప్రేమ్‌కుమార్, జయంతిరెడ్డి, లావణ్య,అరుణ, విజయలక్ష్మి,ముజాహిద్,డి.శ్రీకాంత్



గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని చుడీబజార్ హరిజన సేవక్ అరుంధతీ భవనంపై జాతీయ జెండాను ఆవిష్కరించారు ఎం.ధర్మేందర్,కోశాధికారి కె.దేవేందర్,ప్రతినిధులు ఓ.కిషన్,డి.వెంకటేష్, డి.నాగేశ్వరరావు, పి.మాణిక్‌రావు, యాదగిరి



వంజరి సంఘం భవన్ ముందు డైరిని ఆవిష్కరిస్తున్న వంజరి సంఘం నాయకులు

## రాష్ట్ర వంజరి సంఘం ఆధ్వర్యంలో.

తార్నాక.. గణతంత్ర దినోత్సవ వేడుకలను తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం ఆధ్వర్యంలో తార్నాకలోని వంజరి భవన్‌లో ఘనంగా నిర్వహించి డైరీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాలేరు నరేందర్,కార్యదర్శి తిండేరు అమర్, కోషాదికారి అమరెందర్, ముఖ్యసలహాదారులు సాల్వేరు ముత్తయ్య, సలహాదారులు సెరెందర్, కరిపె ద్రీప్ కుమార్, కాలేరు విశ్వనాదం, మాణిక్ ప్రభు, పి.సత్యం, బి.ఆంజనేయులు, రామోజి, సాల్వేరు అర్జున్, అనిల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...** సికింద్రాబాద్ కంటెస్టడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్ నియోజక వర్గంలోని పలు చోట్ల గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జెండాను ఎగుర వేశారు. మాణికేశ్వరీనగర్ బస్తీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు జీడీ అమర్‌నాథ్ గౌడ్, వేముల శ్రీనివాస్, లింగయ్య, రవి, వెంకటేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.



బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ కార్యాలయం వద్ద ముువ్వన్నెల జెండాను ఎగురవేస్తున్న మేయర్ మహేందర్‌గౌడ్



హైదర్షాకోట్‌లోని కస్తూర్బాగాంధీ ట్రస్టులో మహాత్మాగాంధీ విగ్రహం వద్ద జెండా వేడుకలు జరుపుకుంటున్న ట్రస్టు ఇంచార్జి పద్మావతి



మణికొండ ప్రభుత్వ పాఠశాలలో జెండా పండగ సందర్భంగా విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి



నార్సింగి ప్రభుత్వ పాఠశాల వద్ద పతాకావిష్కరణ చేస్తున్న చైర్ పర్సన్ రేఖా, వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్‌లు

## రెపరెపలాడిన ముువ్వన్నెల జెండాలు

నార్సింగి, జనవరి 26 ప్రభాతవార్త : గణతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గండిపేట్ మండలంలోని బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్, నార్సింగి, మణికొండ మున్సిపాలిటీల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాలపై త్రివర్ణపతాకం రెపరెపలాడింది. గండిపేట మండల పరిధిలోని నార్సింగి, హైదర్షాకోట్, కోకాపేట్, వట్టినాగులపల్లి, ఖానాపూర్, గండిపేట్, మణికొండ, పుప్పాల గూడ, బండ్లగూడ, కిస్మత్‌పూర్, పీరం చెరువు, గంధంగూడ గ్రామాలలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు త్రివర్ణ జెండాలతో కళకళలాడాయి. గండిపేట్ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో గణతంత్ర వేడుకలను కన్నుల పండువగా నిర్వహించుకున్నారు. వివిధ పార్టీల నాయకులు తమ పార్టీ కార్యాలయాల వద్ద పతాకావిష్కరణగావించారు.



కాటేదన్‌లోని బిజెపి పార్టీ ఆవరణలో జరిగిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి,మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి, బిజెపి నాయకులు

## శేరిలింగంపల్లిలో ఘనంగా గణతంత్ర దినోత్సవం





జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, చిన్నారులతో కలిసి జెండా ఆవిష్కరణలో పాల్గొన్న కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్‌గౌడ్

**గచ్చిబౌలి..** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వాడవాడలా జాతీయ జెండాలను ఎగురవేసి గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకున్నారు. రాజకీయ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, కాలనీల సంక్షేమ సంఘాలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు త్యాగం చేసిన మహనీయులకు నివాళులర్పించారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో సంక్షేమ సంఘాలు, బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాలను ముఖ్యఅతిధిగా హాజరై ఆవిష్కరించారు. వెస్ట్‌జోన్ జోనల్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన ముువ్వన్నెల జెండాను జీహెచ్ఎంసీ అధికారులు, కార్పొరేటర్లు గంగాధర్‌రెడ్డి, రాగం నాగేందర్‌యాదవ్, హామీద్‌పటేల్‌లతో కలిసి జోనల్ కమీషనర్ స్నేహా శబరీష్ ఎగురవేశారు. మాదాపూర్, హాఫీజ్‌పేట్ డివి జన్ల పరిధిలో,



గౌలిదొడ్డి వార్డు కార్యాలయం ముందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి

నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన జాతీయ పతాకాలను కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ వి.జగదీశ్వర్‌గౌడ్ ముఖ్యఅతిధిగా హాజరై ఆవిష్కరిం చారు. బిజెపి నాయకుల ఆధ్వర్యంలో శేరిలిం గంపల్లిలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన జాతీయ జెండాలను రాష్ట్ర నాయకులు రవికుమార్ యాదవ్ ఎగురవేశారు.

## మెట్రో ఫేజ్2కు ట్రాఫిక్ సర్వే

మీదుగా చాంద్రాయణగుట్ట క్రాస్‌రోడ్డు వరకు మెట్రో మార్గాన్ని పొడిగించనున్నారు. కొత్తగా మరో నాలుగు కారిడార్లలో నిర్మాణం చేపట్టనున్నారు. కారిడార్2లో ఎంజీబీఎస్ మెట్రో స్టేషన్ నుంచి పలక్‌నుమా వరకు 5.5కి.మీ, ఫలక్‌నుమా నుంచి చాంద్రాయణగుట్ట క్రాస్‌రోడ్డు వరకు 1.5.కి.మీలను ప్రతిపాదించారు. కారిడార్4లో నాగోల్ నుంచి ఎల్బీనగర్, చాంద్రాయణగుట్ట, మైలార్‌దేవ్‌పల్లి మీదుగా ఎయిర్‌పోర్టు వరకు 29 కి.మీ, మైలార్‌దేవ్‌పల్లి నుంచి ప్రతిపాదించిన హైకోర్టు వరకు 4కి.మీ, కారిడార్5లో రాయదుర్గం నానక్‌రామ్‌గూడ, విప్రో జంక్షన్ నుంచి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్,అమెరికన్ కాన్సులెట్ వరకు 8 కి.మీ, కారిడార్6లో మియాపూర్ నుంచి బీహెచ్ఇఎల్ మీదుగా పటాన్‌చెరు వరకు 14 కి.మీ, కారిడార్7లో ఎల్బీనగర్ నుంచి వనస్థలిపురం మీదుగా హాయత్‌నగర్ వరకు 8 కి.మీ వరకు ప్రతిపాదనలు చేశారు.



గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా శ్రీ ఛాయ లిటిల్ చామ్స్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో అలరించిన చిన్నారుల నృత్యాలు, ప్రత్యేక వేషధారణ



చార్మినార్ వద్ద జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న రాజీవ్‌గాంధీ సద్భావనా యాత్ర స్మారక సమితి చైర్మన్ జి.నిరంజన్,కాంగ్రెస్ నాయకులు కన్నయ్య లాల్,రాజేష్ కుమార్,ముజీబుల్లా షరీఫ్,ఓం ప్రకాష్ శర్మ,మూసాకాశిం తదితరులు

## చార్మినార్ వద్ద గణతంత్ర దినోత్సవం

**చార్మినార్..** చార్మినార్ వద్ద శు క్రవారం రాజీవ్‌గాంధీ సద్భావనా యాత్ర స్మారక సమితి చైర్మన్ జి.నిరంజన్ ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి.జి.నిరంజన్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కన్నయ్య లాల్,రాజేష్ కుమార్,ముజీబుల్లా షరీఫ్,ఓం ప్రకాష్ శర్మ,మూసా కాశిం పాల్గొన్నారు.

**పాతనగరం దారుషిఫాలో రిపబ్లిక్ డే ఉత్సవాలు**



దారుషిఫా మైదానంలో జరిగిన గణతంత్ర దినోత్సవాలో పాల్గొన్న మీర్‌చౌక్ ఎసిపి వెంకటేశ్వర్లు,బిజెపి నాయకులు మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ,హనుమంతరావు

దారుషిఫా మైదానంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మీర్‌చౌక్ ఎసిపి వేంకటేశ్వర్లు బిజెపి నాయకులు మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ, జి.హనుమంతరావు, అల్కా మనోజ్‌లతో కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.



గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న శ్రీదుర్గా స్కూల్ విద్యార్థులు స్కూల్ కరస్పాండెంట్ నర్సింహ్మారెడ్డి



మోతీనగర్ రాయల్ గార్డెన్ చౌరస్తాలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఇండియన్ ప్రజా కాంగ్రెస్ తెలంగాణ అధ్యక్షులు గూడురి చెన్నారెడ్డి



## భారతదేశం భిన్న మతాల సంస్కృతుల సాంప్రదాయాల సమ్మేళనం

**యూసుఫ్‌గూడ..** భారతదేశం భిన్న మతాల సంస్కృతుల సాంప్రదాయాల సమ్మేళనమని అందరు కుల,మత ప్రాంతాల విభేధాలు మరిచి దేశ ఐక్యతకు పాటు పడాలని ఇండియన్ ప్రజా కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గూడురి చెన్నారెడ్డి అన్నారు. 75వ దేశ గణతంత్ర దినోత్సవాలను పురస్కరించుకుని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో గూడురి విజయలక్ష్మీ, కెహెచ్ఎస్ శర్మ, చింతపల్లి శోభారెడ్డి, పెద్దూరి వెంకటదాసు, మహేందర్‌రెడ్డి, తరుణి రెడ్డి, కొల్లప్ప, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

**విఎన్ఆర్ విజెఐఈటిలో ఘనంగా సెల్యూట్ పెరేడ్**

**నిజాంపేట్..** విఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇన్సిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సెల్యూట్ పేరిట విద్యార్థులు పెరేడ్ నిర్వహించారు. కళాశాలలో బీటెక్ చివరి సంవత్సరం విర్యార్థిని జూపూడి చైత్ర జెండాను ఆవిష్కరించారు. ఈ అవకాశాన్ని కల్పించిన కళాశాల యాజమాన్యానికి చైత్ర కృతజ్ఞతలు తెలిపి, గణతంత్ర దినోత్సవ సందర్భాన్ని పురష్కరించుకుని తన సందేశాన్ని వినిపించారు.

**లోక్‌దళ్ పార్టీ కార్యాలయంలో ఘనంగా రిపబ్లిక్ డే ఉత్సవాలు**

రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ ఎంతో కష్టపడి రచించిన రాజ్యాంగం ప్రపంచంలో మరెక్కడ లేదని లోక్‌దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు కొనియాడారు. ఇలాంటి అద్భుతమైన రాజ్యాంగాన్ని తమకు అనుకూలంగా మార్చుకునేందుకు బిజెపి, మరికొన్ని మతోన్మాద శక్తులు ప్రయత్నిస్తున్నాయని, దీన్ని పూర్తిగా అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపైన ఉందన్నారు.

**సంజీవరెడ్డి నగర్..** 75వ గణతంత్ర దినోత్సవాల సందర్భంగా సనత్‌నగర్‌లోని శ్యామల కుంటలో నిర్వహించిన వేడుకల్లో మాజీ మంత్రి సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనువాస్ యాదవ్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అదేవిధంగా ఆదిత్య నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను ఎగురవేశారు.

## విజ్ఞానశాస్త్ర ప్రదర్శనలో చిన్నారులు

మెహిదీపట్నం, జనవరి 26, ప్రభాతవార్త : విజ్ఞానశాస్త్ర ప్రదర్శనతో విద్యార్థుల్లో జ్ఞానం పెంపొందుతుందని బిజెపి కార్వాన్ నియోజకవర్గ నాయకులు దేవర వంశీ అన్నారు. శుక్రవారం గుడిమల్కాపూర్ డివిజన్ పరిధిలోని ఎంఎస్ఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో విజ్ఞానశాస్త్ర ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రదర్శనలో చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొని విద్యా, ఆరోగ్య, అగ్రికల్చర్, కమ్యూనికేషన్, పరిశ్రమలు వంటి అంశాలపై విజ్ఞాన ప్రదర్శన చేసి అబ్బురపరిచారు. ఈ సందర్భంగా దేవర వంశీ చిన్నారులతో పలు అంశాలపై మాట్లాడారు. ప్రతి స్కూల్‌లో విజ్ఞానప్రదర్శన కార్యక్రమాలను పాఠశాల యాజమాన్యం నిర్వహించాలన్నారు.

## 900 అడుగుల భారీ జాతీయ పతాక ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే తలసాని



బేగంపేట జనవరి 26,ప్రభాతవార్త : గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా రాంగోపాల్‌పేట డివిజన్ కొత్త ఎల్లయ్య హైస్కూలు, మక్తల ఫౌండేషన్ ల ఆధ్వర్యంలో శుక్రవారం 900అడుగుల భారీ జాతీయ జెండా ర్యాలీని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ ప్రతి ఏటా మక్తల ఫౌండేషన్,కొత్త ఎల్లయ్య హైస్కూలు ఆధ్వర్యంలో భారీ జాతీయ జెండాను తయారు చేసి పురవీధులలో ర్యాలీని నిర్వహిస్తారని,ఈ ఏడాది 900 అడుగుల భారీ జాతీయ జెండా తో ర్యాలీని నిర్వహించిన నిర్వహకులను ఆయన అభినందించారు..ఈ వేడుకలలో మాజీ కార్పోరేటర్లు అత్తెల్లి అరుణా శ్రీనివాస్‌గౌడ్.మల్లిఖార్జున్‌గౌడ్,మక్తల ఫౌండేషన్ వ్యవస్థాపకులు జలంధర్‌గౌడ్,మహంకాళీ ఇన్స్‌పెక్టర్ పరుశురాం,మక్తల ఫౌండేషన్ సభ్యులు శేఖర్ గౌడ్,కె.వేణు,సాయిచరణ్,,అనిల్,వెంకటేష్,శివ,గణేష్,ప్రకాష్,మధుసూధన్,కొత్త ఎల్లయ్య హైస్కూలు హెడ్‌మాస్టర్ మూర్తి రవికుమార్,అధ్యాపకులు, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## చేనేత వస్త్రాలు ధరించి కళాకారులను ప్రోత్సహించాలి

**మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు**



ఎగ్జిబిషన్‌లో స్టాళ్లను పరిశీలిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు

హైదరాబాద్, జనవరి 26,ప్రభాతవార్త: చేనేత కళకారులకు ప్రభుత్వ సహకారం ఎప్పటికీ ఉంటుందని, ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను ధరించి చేనేత కళాకారులకు ప్రోత్సహాన్ని అందించాలని రాష్ట్ర అగ్రికల్చర్, హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్స్ మినిస్టర్ తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం శ్రీనగర్ కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో ఇండియన్ సిల్క్ గ్యాలరీ పేరిట ఏర్పాటు చేసిన చేనేత ఎగ్జిబిషన్‌ను మంత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా చేనేత కలాకారుల ఉత్పత్తులను తిలకించి వారిని అభినందించారు. స్కిల్ మార్క్‌తో నాణ్యమైన వస్త్రాలను తక్కువ ధరలకే అందిస్తున్న ఇండియన్ సిల్క్ గ్యాలరీ నిర్వాహకులు శ్రీనివాస్‌రావు కృషిని అభినందించారు. మరిన్ని ప్రాంతాల్లో చేనేత ఉత్పత్తులను వినియోగదారులకు చేరువచేయూలని సూచించారు. ఈకార్యక్రమంలో మినిస్ట్రీ ఆఫ్ టెక్స్‌టైల్స్ ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అరుణ్‌కుమార్, డాక్టర్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా కార్యాలయంలో గణతంత్ర వేడుకలు



జాతీయ జెండావిష్కరణ అనంతరం మాట్లాడుతున్న పురుషోత్తం

**సైఫాబాద్..** భారతదేశ 75వ గణతంత్రదినోత్సవ వేడుకలు శుక్రవారం సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్‌పిఐ) రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా పాల్గొన్న ఎస్‌పిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోద్రమణి పురుషోత్తం, సహాయ కార్యదర్శి ఎర్ర రాజేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పురుషోత్తం మాట్లాడుతూ ప్రతి ఏడాడి దేశవ్యాప్తంగా ప్రజలు జనవరి 26వ తేదీన గణతంత్రదినోత్సవ వేడుకలను జరుపుకుంటున్నారని, డా.బి.ఆర్.అంబేద్కర్ కృషి, ఫలితంగానే రాజ్యాంగం రచించబడిందని ఈ విషయాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. ఎందరో మహానుభావుల త్యాగాలతో ఈ రాజ్యాంగ రూపకల్పన జరిగిందని, ఈ రాజ్యాంగం వల్లనే దేశ ప్రజలందరికి స్వేచ్ఛా, సమానత్వం, సౌభ్రాతృత్వం లభించిందని, కాని దేశాన్ని, రాష్ట్రాలను పాలించే నాయకులు మాత్రం నిత్యావసర వస్తువుల ధరలు ప్రజలకు అందుబాటులో లేకుండా చేశారని ఆరోపించారు. ఇప్పటికైనా కే ంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావస్తువుల ధరలు ప్రజలకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని కోరారు. లేని పక్షంలో ప్రజలలో తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆర్.ఝాన్సీ, రాంచందర్, ఎం.పాండునాయక్, జెకె సాయిచరణ్, భానుప్రసాద్, వరుణ్, సుజాత, సంధ్యారాణి, నాగేంద్రమ్మ, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

**కంటోన్మెంట్‌లో..** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఎమ్మెల్యే లాస్య నందిత ఎగరవేశారు. అదే విధంగా 1,6,3 వార్డులలో ఏర్పాటు చేసిన జాతీయజెండాను కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ ఆవిష్కరించారు. వెస్ట్ మారేడ్‌పల్లిలోని పద్మశాలి కళ్యాణ మండపంలో నిర్వహించిన ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలకు ప్రముఖ వ్యాపారవేత్తలు తాటి కొండ పట్టాబి, మునగ రాంమోహన్‌రావ్‌లు పాల్గొన్నారు.ఈ వేడుకల్లో ప్రిన్సిపాల్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. సంజీవయ్య నగర్ వెస్ట్ మారేడ్‌పల్లి గాంధీ నగర్ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను కంటోన్మెంట్ బిజెపి ఇన్‌ఛార్జి ఎన్.శ్రీగణేష్,పిట్ల నాగేశ్ ముదిరాజ్‌లు ఆవిష్కరించారు. 6వ వార్డులోని ఆక్స్‌పడ్ స్కూల్‌లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మాజీ బోర్డు సభ్యుడు పాండు యాదవ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ స్షేక్ జునేద్, సుల్తాన, హెడ్‌మాస్టర్ రాజులు తదితరులు పాల్గొన్నారు. కంటోన్మెంట్‌లోని 5వ వార్డులోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను నామినేటెడ్ బోర్డు సభ్యుడు జె.రామక్రిష్ణ అవిష్కరించారు. రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో బిజెపి నేత చిన్న వీరయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయజెండాను మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక ఆవిష్కరించారు.

## రాజ్యాంగస్ఫూర్తితో దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

**వకుళాభరణం కృష్ణమోహన్‌రావు**



కమిషన్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించిన వకుళాభరణంకృష్ణమోహన్‌రావు, ఉపేంద్ర, కిశోర్‌గౌడ్ తదితర

నాంపల్లి, జనవరి 26 ప్రభాతవార్త : భారత రాజ్యాంగ స్ఫూర్తితో ప్రతీఒక్కరూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు సూచించారు. 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం రాష్ట్ర బిసి కమిషన్ కార్యాలయంలో డా. వకుళాభరణం కమిషన్ సభ్యులు సిహెచ్.ఉపేంద్ర, కిశోర్‌గౌడ్, కార్యాలయ అధికారులు నోముల శ్రీనివాసరావు, ప్రసాదరావు, సతీష్ తదితర సిబ్బందితో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేస్తూ జెండా వందనం కావించారు.

## గుభాళించిన సాంస్కృతి కళాతరంగిణి

నాంపల్లి, జనవరి 25 ప్రభాతవార్త : నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో సాంస్కృతిక కళాధార, శ్రీబాలత్రిపురసుందరి నృత్యకళానిలయం సంయుక్త ఆధ్వర్యంలలో శుక్రవారం ఉదయం గణతంత్ర దినోత్సవంలో 120మందికిపైగా కళాకారులు పాల్గొని భారతీయ శాస్త్రీయ సంప్రదాయ నృత్యాలు, వాద్య, గాత్ర సంగీత కళాప్రదర్శనల నృత్యవిన్యాసాలతో సాంస్కృతి కళాతరంగిణి గుభాళించి విశేషంఖ్యలో విచ్చేసిన కళాప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ముఖ్యంగా శాస్త్రీయనృత్యం అభినయతార; గాత్రంలో స్వరభూషణ్/భూషిత; వాయిద్యంలో వాద్యమహర్షి ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన ఆర్.పి.పట్నాయక్, జెమిని సురేష్, భారత్ కోమలాపతి (సున్నీ)లు కళ్యాణశాస్త్రి, అనీల్‌కుమార్ తదితరులు కళాకారులను ఘనంగా సత్కరించి 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నిజాంపేట్, జనవరి 26, ప్రభాతవార్త : ప్రగతి నగర్ కాలనీలోని ఎన్ఆర్ఐ కాలనీ, విష్ణుప్రియా నగర్, ఝాన్సీ లక్ష్మీబాయి పార్క్, చత్రపతి శివాజీ పార్క్ ప్రాంతాలలో నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలివేస్తున్నామని, ఇందుకు ప్రజలు సహకరించాలని ప్రగతినగర్ విద్యుత్ ఏఈ కోరారు.


**బహిరంగ ప్రకటన**

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ శ్రీమతి ముధావత్ రాణీ భర్త ముధావత్ రవి, వయస్సు : 34 సం॥రాలు, వృత్తి : గృహిణి, నివాసం : ఇం.నెం.9-14, కోమటికుంట తాండ, చీపునుంతల, తాలకొండపల్లి మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం వారు 12.01.2024న హైదరాబాద్ నుండి కడ్తాల్‌కు బస్సులో ప్రయణిస్తుండగా ఆమె కల్వకుర్తి సబ్ రిజిస్ట్రర్ కార్యాలయం వద్ద నమోదైన నెం.12981 ఆఫ్ 2009, తేది : 14.09.2009 గల ఒరిజినల్ లింక్ రిజిస్టర్డ్ డాక్యుమెంట్‌ను పోగొట్టుకున్నారు. పోయిన దాక్యుమెంట్లను వెతుకుటకు ఆమె అన్ని ప్రయత్నాలు చేసింది కానీ అవి ఫలించలేదు.

కావున సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా డాక్యుమెంట్ల యొక్క చట్టబద్ధం కానీ స్వాధీనతాలో ఉన్న వ్యక్తి/ వ్యక్తులతో ఎటువంటి లావాదేవీలు చేయరాదు. పోయిన డాక్యుమెంట్‌పై ఆధారపడి పైన తెలిపిన ఆస్తికి సంబంధించి ఎవరేని వ్యక్తి/ వ్యక్తులు వారి సొంత నష్టపూచిపై ఉంటుంది. మరియు సదరు లావాదేవీ పరిగణించబడదు.

పైన తెలిపిన డాక్యుమెంట్లను కనుగొన్నచో వాటిని ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 15 రోజులలోగా దిగువ ఇవ్వబడిన చిరునామాకు అప్పగించవలెను.

సదరు ఆస్తిపై ఏదేని క్లెయిము/ ఆసక్తి/ వివాదం ఎవరికైన ఉన్నచో వారు ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 7(ఏడు) రోజులలోగా దిగువ సంతకందారుకు వాటిని రిపోర్ట్ చేయగలరు. విఫలమైనచో ఆ తరువాత సదరు ఆస్తిపై "ఎటువంటి క్లెయిము అయినసూ పరిగణించబడదు".

సం/- మెస్సర్స్ మాడేం లింగయ్య, న్యాయవాది
ఛాంబర్స్ : ఇం.నెం.3-119, కల్వంచ, శాంతినగర్, వనస్థలిపురం, హైదరాబాద్-500070.
సెల్ : 8919777636.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE; RANGA REDDY DISTRICT, AT: L.B NAGAR
SUCCESSION O.P.NO. 02 OF 2024

BETWEEN:
1. **Ahmed Imran,** S/o. Late Osman Uddin Ahmed, Aged about 41 years, Occ: Business.
2. **Ahmed Adnan,** S/o Late Osman Uddin Ahmed, Aged about 38 years, Business, Both are R/o H.No.8-13-72/4/3, Opp: NPA, Raghavendra Colony, Rajendra Nagar, SVPNPA, Ranga Reddy District -500052. **...Petitioners**

And

1. **KFin Technologies Limited** (CIN L72400TG2017PLC117649) (Formerly known as KFin Technologies Pvt Ltd), Rep. by Managing Director, C/o. Selenium Building, Tower-B, Plot No.31 & 32, Financial District, Nanakramguda, Serilingampally, Hyderabad, Telangana - 500032
2. **All Concerned. ...Respondents**

To.
**2. ALL CONCERNED**

Whereas the above-named Petitioners have instituted the above Succession Original Petition against you for the Succession Certificate of the Late Osman Uddin Ahmed who died on 19/08/2019, You are hereby summoned to appear before the Hon'ble Principal Senior Civil Judge, Ranga Reddy District, at L.B. Nagar **on 1st day of March 2023 at 10.30 A.M.** in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above Succession Original Petition. Please take notice that in default of your appearance the above matter will be heard & determined in your absence.

(By order of the Hon'ble court)

**"SUCHARITHA LAW CHAMBERS"**
**CH. AVINASH KUMAR**
**TS/1816/2016**
**D. ANUSHA**
**Advocates**
#3-4-759, ground floor, adj. to rushil's pharmacy, opp to hp petrol, Barkat Pura Hyderabad-500027. **Cell:9700400311**
**Email: sucharithachambers@gmail.com.**

IN THE COURT OF THE HON'BLE I SENIOR CIVIL JUDGE; CITY CIVIL COURTS AT : HYDERABAD
S.O.P No. 6 of 2024

Between:
**Sri Deshmukh Videsh** S/o Sri Deshmukh Digamber Rao & Another. **...Petitioners**

AND

**SBI Vinayakulabhavi Branch**
Rep by its Branch Manager & Anr. **...Respondents**

To,
**1. SBI Vinakulabhavi Branch,**
Rep.by its branch manager D.No 1-1-8/1, Mythri Sadan Vinayak Nagar, Nizambad-503002.
**2. All others concerned ...Respondents**

**PUBLIC NOTICE**

Please take notice that the above succession petition is filed against you,seeking issuance of a Succession certificateas legal heirs of Late Shalini Deshmukh, in respect of the suit schedule property i.e., SBI Vinayakulabhavi branch, Vinayak Nagar, Nizamabad, in Locker bearing No. 50 in cabinet No.1, SBI Bankand the said OP stands posted to **23.02.2024** for your appearance before the Hon'blel Senior Civil Judge, City Civil Court: At Hyderabad. Kindly note that in the event of your non-appearance on the said next date of hearing, the matter will be proceeded with ex-parte.

(By order of the ISenior Civil Judge, City Civil Court; Hyderabad)

**SINDE MOHAN**
**ADVOCATE**
H. No. 5-8-342, Flat No. 402, Govindu Marvel, Vamsiram Homes, Chirag, Ali Lane, Abids, Hyderabad-500001 **# 9849953939**

IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT: AT: HYDERABAD.
O. S. No.45 OF 2024

Between:
**Smt. Rohini Rao Duvvuri & another ...Plaintiffs**

AND

**The Tahsildar, Amberpet Mandal & All Concerned ...Defendants**

To
**All Concerned ...Defendant No.2**

**NOTICE**

Whereas the Plaintiffs above named have filed the above suit praying the said Hon'ble Court to declare them as Class-I Legal Heirs of the deceased Sri Kashyap Chaturvedi, to succeed his estate etc., and for that reason, you are hereby called upon to be present in person or through your counsel duly instructed on the **15th day of March, 2024, at 10-30 a.m.** before the said Court, failing which, you will be set exparte and the matter will be decided on merits.

//BY ORDER OF THE COURT//

**G. RAMA KRISHNA,**
**G. RAMCHANDER &**
**A. SRINIVAS NETHA**
**ADVOCATES,**
Off. atH.No.1-1-336/35, Vivek Nagar, Chikkadpally, Hyderabad.
**ADVOCATES FOR PLAINTIFFS**
**(M) 9948079197**

**PUBLIC NOTICE**

The General Public are hereby informed that my client **Mr. P. Venkat Narasimha Rao, S/o. Mr. Pala Dana Pydisetty,** aged about 54 years, Occ: Business, R/o. Plot No.89, Kalyan Nagar, East Anandbagh, Opp. Gayathri Apartments, Malkajgiri, Medchal - Malkajgiri District Telangana.My client is the owner of House No. 43-140/35/72, on Plot No.72, in Survey Nos.417/1 & 2, admeasuring 213.8 Sq.yds., situated at APSRTC Employees Co-operative Housing Society, Moula-Ali, Malkajgiri Circle, Medchal-Malkajgiri District, T.S having acquired the same from Mrs. P. Kamalavide a Gift Settlement Deed registered as document No.3603/2010, dt. 28.10.2010. My client submit that during travelling he has lost the original link documents i.e., RegisteredSale Deeds No. 774/1982, dt.28.06.1982 in favour of Mr. K.R. Krishnaiah.

If any person/persons,deals with the above said property in leu of the lost documents or finds/has found the said document or has any objections, the same may be returned or informed to the undersigned within 7 days from the date of this publication.

**Mr. J. MADHU, Advocate**
Opp. Secunderabad Nursing Home Hospital, West Marredpally, Secunderabad -500026
**Mobile - 9701491434**

